Regd. No. H. 18.          ఏడి|ప్రతి 0-30 పై.          శుక్రవారం 1-1-71

కుమార్ ఏజన్సీస్
Tel 1033
చిన్నబజారు - నెల్లూరు.
దాశప్రకాశ్ ఐస్‌క్రీమ్,
త్రై ఫ్రూట్సు, బిస్కెట్సు,
జనరల్ మర్చంట్సు.
-: స్టాకిస్టులు :-
రూబీ రెడీ ఫుడ్స్ - మద్రాసు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 43          సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి          సంచిక 1

1-1-71 శుక్రవారంనుండి
నెల్లూరు శ్రీ లీలామహల్లో
SHALAKO
షలాకో
శేమ్స్‌బాండ్ సీకానరీ నటించిన
కలర్ చిత్రం.

# ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థిత్వాలకు రద్దీ!

# కావలి స్థానానికి నెల్లూరీయుడా? ఒంగోలీయుడా?

## బెజవాడ పాపిరెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆనం వెంకటరెడ్డి, భక్తవత్సలురెడ్డి, ఎల్. వి. కృష్ణారెడ్డి - పోటీచేయవలసివస్తే కేంద్రమంత్రి కె. వి. రఘునాధరెడ్డి

# ఆర్. ఎల్. రెడ్డిగారికి ఉభయ కాంగ్రెస్‌లనుండి ఆహ్వానం?

## నెల్లూరు రిజర్వుడు సీటుకు అల్లం కృష్ణయ్య, చిట్టేటి వెంకటయ్య, దేవదానం, నానాదాస్ - సంజీవయ్యగారికి జిల్లా నాయకుల ఆహ్వానం?

# సిండికేట్ అభ్యర్థులుగా మళ్లీ రేబాల దశరథరామరెడ్డి, అంజనప్ప?

అక్కడ ఢిల్లీలో పార్లమెంటు రద్దు ప్రకటన జరిగిందో లేదో, ఇక్కడ నెల్లూరులో అభ్యర్థిత్వాల కోలాహలం ప్రారంభమైంది. ఏదో సామెత చెప్తారే, ఆ విధంగా వుంది ఈ రద్దీచూస్తే. జగమంతా రామమయం అన్నట్లు, ఆంధ్ర ప్రదేశ్‌లో అందరూ ఇందిరాకాంగ్రెస్‌వారే. వీరిని ఇందిరా కాంగ్రెస్ అనడం పొరపాటు, 'బ్రహ్మం' కాంగ్రెస్ అనడం సముచితంగా వుంటుంది. అధికారం వున్నవాళ్ళకాబట్టి కోటీశ్వరులు, కంట్రాక్టర్లు, వ్యాపారులు, పారిశ్రామికులు-ఒక్కరేమిటి, ధనికుడైన ప్రతి ఒక్కరూ, ధనార్జనాధ్యేయం కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కొత్త కాంగ్రెస్‌లోనే వున్నారు. భూస్వాములని పిలువబడే పెద్ద రైతుల చిత్తమేమో శివునిమీద, భక్తి పెరుమాళ్ళ మీద వుంటుంది. వీరి అభిమానం ఇందిరమ్మ వ్యతిరేకపార్టీలమీద, అనుసరించేది ఇందిరమ్మ కాంగ్రెస్‌ను. ఇంత దౌర్బల్యమైన దగుల్బాజీ వర్గాన్ని మాడబోము. చదువుకున్నవారు, మేధావులు, ఆలోచనాపరులు, మధ్యతరగతివారు ఇందిరమ్మ వైఖరిని, విధానాలనూ ఈసడించుకుంటున్నారు. వీరి ఈసడింపంతా మాటలవరకే, చర్చలవరకే, ఆత్మసంతృప్తివరకే. క్రియలో విఫలురై పోతున్నారు, అంతరాత్మకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు, అశక్తులై పోతున్నారు. కార్మిక వర్గం కమ్యూనిస్టుల పలుకుబడిలో కొంతవుంటే, ఇందిరమ్మ మోజులో కొందరున్నారు. ఈ పరిస్థితుల్లో సంభవిస్తున్నాయి మధ్యంతర ఎన్నికలు. ఏఏవర్గాలలో ఎటువంటిమార్పు వస్తుందో, ఎవరెవరిమీద ఏఏప్రభావాలు పనిచేస్తాయో ఇప్పుడే చెప్పలేము. ఎటు గాలివీస్తుందో తర్వాత చూద్దాము.

నెల్లూరుజిల్లాకు సంబంధించి ఒంగోలు జిల్లా అవతరణకుముందు రెండు నియోజకవర్గాలుండేవి. ఒకటి జనరల్, రెండవది రిజర్వుడు. రిజర్వుడు విషయంలో ఇప్పుడూ మార్పేమీలేదు. జనరల్‌కు సంబంధించే పెద్దమార్పువుంది. ఆ నియోజకవర్గంలోని ఏడు శాసనసభస్థానాలలో, ఐదు ఒంగోలు జిల్లాకు పోయ్యాయి. కావలి (బోగోలు ఫిర్కామినహా), ఉదయగిరి నెల్లూరులో; కావలి, కొండపి, కందుకూరు, కనిగిరి, పొదిలి, దర్శి ఒంగోలులో వుండి పొయ్యాయి. అందువల్ల రెండుజిల్లాల నియోజకవర్గం అయిపోయింది. వాస్తవం చెప్పాలంటే నియోజకవర్గం కావలి అయినా, దాన్ని ఒంగోలుజిల్లా నియోజకవర్గంగానే పరిగణించవలసి వుంటుంది. కాబట్టి ఈసారి ఇది నెల్లూరుకు వస్తుందా, ఒంగోలుకు పోతుందా అని ప్రశ్నించుకోవలసివస్తున్నది. అయితే ఈ ప్రశ్న ఇండికేట్‌కు అన్వయిస్తుందేకాని, సిండికేట్‌ది స్పష్టమే. ప్రస్తుతమున్న సభ్యుడు సిండికేటీయుడు కాబట్టి, ఆయన నెల్లూరీయుడు కాబట్టి, ఈసారీ అభ్యర్థిత్వం నెల్లూరిదే అవుతుంది. కాని ఇండికేట్‌కు సంబంధించి కూడా ఒంగోలుజిల్లా నుండి, అంటే కందుకూరు డివిజనునుండి, ఏ పేరూ వినబడడం లేదు. బహుశా అక్కడి వాళ్ళెవరూ ఈ అభ్యర్థిత్వాన్ని అశించకపోవచ్చు.

ఇండికేట్ అభ్యర్థిత్వానికి చాలమంది ముందుకు వస్తున్నారు. శాసనసభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి, ఇండికేట్ టికెట్ లభించేట్లుంటే పోటీ చేయదలుస్తున్నాడు. ఆయన ఇప్పుడు స్వతంత్రుడు; కాంగ్రెస్‌ను ఓడించి గెల్చిన ఇతర సభ్యులవలె ఆయన కాంగ్రెస్‌లో ప్రవేశించలేదు. ఇప్పుడు కొత్త కాంగ్రెస్‌లో చేరవచ్చు. ముఖ్యమంత్రి ఈయన అభ్యర్థిత్వంపట్ల సానుభూతి కలిగి వుండవచ్చునని ఒక వూహ. నారపరెడ్డిగారు బలపరచవచ్చునని, చెంచురామానాయుడుగారు వ్యతిరేకించకపోవచ్చునని మరో వూహ. ఈ వూహల్లో సంజీవరెడ్డిగారి వైఖరి వచ్చినట్లు లేదు. నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఈయన అభ్యర్థిత్వానికి అనుకూలుడు.

ఆనం వెంకటరెడ్డిగారు ఇంకో అభ్యర్థి. తాను వేయదలస్తున్నట్లు ఆయనే చెప్పారట. హైదరాబాదుకు పోయింది ఇందుకోసమేననుకున్నారుకాని, ఆయన పోయినపని భూమి తనఖాబ్యాంకి ఎన్నిక. శ్రీ ఆనం భక్తవత్సలురెడ్డి కోసం దువ్వూరు బలరామరెడ్డిగారు ప్రయత్నిస్తుండినారని తెలిసింది. మా అభిప్రాయంలో ఈరెండు అభ్యర్థిత్వాలు నిష్ఫలకావేమో! ఎల్. వి. కృష్ణారెడ్డిగారు అప్పుడే దరఖాస్తులు పంపుకోవడంకూడా జరిగిపోయినట్లుంది. సోషలిస్టు ఫోరమని, అదని ఇదని రఘునాథరెడ్డి వగైరా 'అభ్యుదయవాదుల' దృష్టిలో పడిన వ్యక్తి ఈయన. అనం వాళ్ళకూ సంబంధించినవాడు. బహుశా రఘునాథరెడ్డి వగైరాలు సహాయం చేస్తారని వేశారో ఏమో తెలియదు.

కోటసమితి అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తాను దరఖాస్తు పెట్టుకుంటున్నానని చెప్పాడు. ఊరుకుండక చెయడం తప్పిరే, ఈయన అభ్యర్థిత్వం పరిశీలనకైనా వస్తుందని మేమనుకోము.

పాత కేంద్రమంత్రి కె. వి. రఘునాథరెడ్డిగారి పార్లమెంటుకు ఎన్నికైరమ్మని ప్రధాని ఆదేశిస్తే, ఆయన రావచ్చునని ఒకమాట. పార్లమెంటుకు పోటీచేయవలసివస్తే, రఘునాథరెడ్డిగారు ఈ స్థానాన్నే కోరుకోవచ్చు; ఆయనకే అభ్యర్థిత్వం రావచ్చు. సందేహంలేదు. కాని రఘునాథరెడ్డి ప్రత్యక్షంగా ప్రజలమధ్యకువచ్చి పోటీ చేస్తాడా అనేది మా అనుమానం.

ఇక శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారున్నారు. ఆయన పార్టీరహితుడు. రాజకీయంగా దృఢమైన విశ్వాసాలంటూవున్న

—తరువాయి 9 వ పేజీలో


ఆంధ్రుల అభిమాన పండుగ
సంక్రాంతికి
మేము అన్ని కొత్తరకములు
తెచ్చియున్నాము.
అందరికీ అందుబాటులోగల
సరసమైన ధరలకు లభించును.
స్వాగత్
(రిటైల్ క్లాత్ షో రూం)
స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు.

మీ అభిమాన
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
అప్రూవ్డ్ రిటైల్ క్లాత్ షో రూము
ట్రంకురోడ్డు (ఫోను: 990) నెల్లూరు.
మీ అభిరుచులకు, క్రొత్త డిజైన్లకు
ఎల్లప్పుడు ఆహ్వానితులు
నెల్లూరు పట్టణములో మిల్లువారిచే అనుమతిపొందిన ఏకైకషాపు.
మీ సహృదయ సహకారములతో
అనుమతిపొందిన
మీ అభిమాన
తాండవ బ్రదర్సు.

సత్యమేవ జయతే

# గవర్నమెంట్ ఆఫ్ ఇండియా-ఇన్‌కంటాక్సుడిపార్టుమెంట్

# వేలం ప్రకటన

## M/s మీనాక్షిసుందరం మైకామైన్స్ కంపెని [ప్రైవేటు] లిమిటెడ్-మద్రాసు

## వారి షేరు ఒకటికి రూ. 1000 విలువగల 235 సాధారణ షేర్లు.

నెల్లూరుజిల్లా గూడూరుగ్రామ కాపురస్తులు శ్రీ పి. వి. రాఘవరెడ్డి మరియు శ్రీ పి. కోటారెడ్డిగార్లనుండి రావలసిన ఇన్‌కంటాక్సు బకాయి వసూలునిమిత్తము వారికి పైకంపెనీలోనున్న షేరు ఒకటికి రూ. 1,000 విలువగల 235 సాధారణ (equity) షేర్లు నెల్లూరు పట్టణములో ఇన్‌కంటాక్సు ఆఫీసువద్ద 7-1-71 తేదినాడు ఉదయం 11 గంటలకు నెల్లూరు టాక్సు రికవరి స్క్వాడ్ ఇన్‌స్పెక్టరు, శ్రీ జి. సత్యనారాయణమూర్తిగారిచే బహిరంగముగా వేలము వేయబడును.

పై కంపెనీయొక్క మొత్తము షేరు ధనము ఒక్కొక్కటికి రూ 1000 లు. విలువగల 250 సాధారణ (యీక్విటి) షేర్లు, అనగా రూ 2,50,000 లు. సదరు మొత్తము షేరుధనము షేరు హోల్డర్లచే కంపెనీకి చెల్లించబడినది. సదరు కంపెనీలోని షేరుహోల్డర్ల పేర్లు యీ దిగువనుదహరింపబడినవి.

1. శ్రీ పి. వి. రాఘవరెడ్డి [డైరెక్టరు] 120 షేర్లు
2. శ్రీ పి. కోటారెడ్డి ,, 115 ,,
3. శ్రీ డి. కోదండరామిరెడ్డి [మానేజింగ్ డైరెక్టరు] 15 ,,

పై కంపెనీకి 14-12-72 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారిచే జారీచేయబడిన మైకామైనింగ్ లీజు ప్రకారం సదరు కంపెనీ, నెల్లూరుజిల్లా, రాపూరు తాలూకా, ఊటుకూరు గ్రామములో య 33-83 టు అనగా 13.692 హెక్టార్ల విస్తీర్ణముగల మైకాగనినుండి మైకా త్రవ్వి తద్వారా వ్యాపారము చేయుచున్నది. మరియు సదరు కంపెనీ గడచిన నాలుగు సంవత్సరములలో సగటున సంవత్సరమునకు కిలోగ్రాముకు రూ. 1-72 లు చొప్పున 81,000 కిలోగ్రాముల ముడి మైకాను త్రవ్వి కిలోగ్రాముకు రూ. *11-41* పైసల చొప్పున *14077* కిలోగ్రాముల మైకా కట్టింగులను 81,000 ముడిమైకానుండి తయారుచేసినట్లు తెలిసినది. మరియు సదరు కంపెనీ గడచిన నాలుగు సంవత్సరములలో మైకాఅమ్మకముద్వారా సంవత్సరమునకు సగటున రూ. 89,500 లాభమును ఆర్జించినట్లు తెలిసినది.

వేలమునందు పాల్గొనదలచినవారు వేలమునకు సంబంధించిన యితర వివరములను యీ దిగువ సంతకం చేసిన ఆఫీసరువారినుండి తెలిసికొనవచ్చును.

విజయవాడ-2.
తే 14-12-1970
డోరా: 4417.

పి. శ్రీరామమూర్తి,
టాక్సు రికవరి ఆఫీసరు.

# వెంకటగిరి పంట పండింది!

## 90 లక్షల రూపాయల ఖర్చుతో ఐదేళ్ళలో తాలూకాలోని మొత్తంగ్రామాల విద్యుదీకరణ

శాసనమండలి సభ్యుడు వెంకటగిరి కుమారరాజా, సమితి మాజీ అధ్యక్షుడు రాజకుమార్ గారలు (ఈ సోషలిస్టు యుగంలో రాజాలనిపిలవడం విడ్డూరంగా వుంటుందేమో! కాని ఈ సోదరులు సోషలిజం తెచ్చే ఇందిరా కాంగ్రెసీయులే కాబట్టి అక్షేపణ వుండబోదనే వుద్దేశ్యంతో అట్లనే సంబోధిస్తున్నాం!) తాలూకాకు మహోపకారమే చేశారు. సమితివల్ల వ్యతిరేకత తెచ్చుకొని వుండవచ్చు; ఎం. ఎల్. సి. పదవివల్ల అదీ ఇదీ కూడా లేకుండా వుండవచ్చు; తాలూకాకు చిరదైనా పెద్దపని చేయాలనే సత్సంకల్పంగల వ్యక్తులుగా గొప్పవనే చేయగలిగారు. అందులో కుమారరాజా గారు పట్టుదలకుపేరు; స్థిరసంకల్పానికి పేరు. ఈ విషయంలోకూడా ఆయన పడీ చప్పుడు లేకుండా గట్టి కృషి చేశారు. అందువల్లే అభినందనలతో అసలు సంగతి కొస్తున్నాము.

'క్లస్టర్ స్కీము' అనేది అమెరికా సహకారంతో ప్రారంభించబడిన పథకం. పి. ఎల్. 480 క్రింద అమెరికాడబ్బు మన దేశంలో కుప్పతిప్పలుగా మూలుగుతున్నది. దేశాభివృద్ధికి ఆ డబ్బునుకూడా వుపయోగ పెట్టుకోలేము మనం! ఇచ్చే వాళ్ళను 'ఎన్నములు' పెట్టకుండావుండలేం! ఇప్పుడు ఆ అమెరికన్ నిధులనుండి ఖర్చుపెట్టే పథకమే ఈ క్లస్టర్ పథకం. ఒక్కొక తాలూకా, ఒక్క కుగ్రామం కూడా మినహాయింపులేకుండా, విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని పొందడమనేది అపూర్వమైన అవకాశమనే చెప్పాలి. ఈ స్కీములో మనజిల్లాకు సంబంధించి తొలి అవకాశాన్ని పొందుతున్న వెంకటగిరి అదృష్టమే. అదృష్టమని చెప్పాలి, దానివంటవుండింది; దానిదశ తిరిగింది. నీళ్లు, ఎలక్ట్రిసిటీవుంటే అన్నీ వున్నట్లేలెక్క. ఆధునిక యుగంలో ఎలక్ట్రిసిటీకుండే విలువ, ప్రాధాన్యత నీటికికూడా లేదేమోఅనిపిస్తుంది. ఎలక్ట్రిసిటీ వుంటే, వ్యవసాయికంగా కాకపోయినా, ఇతర రంగాలలోనైనా అభివృద్ధికావడానికి వీలుంటుంది. నీళ్ళులేక, ఎలక్ట్రిసిటీ కూడా లేకుంటే ఆ ప్రాంతానికి విముక్తిలేదు.

వెంకటగిరి క్లస్టర్ పథకం మంజూరు చేయబడినట్లు అనధికారికంగా తెలిసింది.



ఈమహత్తర కృషికి కారకుడైన ఎం. ఎల్. సి. శ్రీ కుమారరాజా

నెల్లూరులోని విద్యుచ్ఛక్తి అధికార్లకు ఇంకా రాలేదుకాని, మంజూరైందిమాత్రం నమ్మతగినవార్త. పథకం వివరాలు తయారు చేయడం, సిఫారసుచేయడంతప్ప రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధమేలేదు. అయితే ఫలాని ప్రదేశమని ప్రతిపాదించడం రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సినపని. అక్కడ వెంకటగిరి కుమారరాజా కృషి, పలుకుబడి పనిచేశాయి. అంతేకాదు, ఢిల్లీలో మంజూరు చేయించుకోవడంలోకూడా సిరు తీవ్రంగానే కృషిచేశారు. ముఖ్యమంత్రి ప్రభృతులు సానుభూతి చూపివుండవచ్చు; కాని శ్రీ జె. వి. నరసింగరావు అన్యంతాలు స్వంతపనిగా చేసిపెట్టినట్లున్నారు.

వెంకటగిరి తాలూకా విద్యుచ్ఛక్తి విషయంలో వెనుకబడివుంది. ఇప్పుడు 23 గ్రామాలకు విద్యుచ్ఛక్తి వుంది. అంతకు ముందు, అంటే రాజాలు రాజకీయాల్లో తల దూర్చకముందు, మూడు గ్రామాలకు మాత్రం వుండేది. జె. వి. వద్ద తమకున్న పరపతితో వీళ్ళు 20 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సంపాదించగలిగారు; ఇప్పుడు తాలూకా తాలూకాకే సాధించుకో

—కొరవ 10 వ పేజీలో

### కనిగిరిలో కూడా...

ఈ క్లస్టర్‌స్కీముక్రింద కనిగిరి తాలూకాకూడా చేర్చబడింది. అంటే ఆ తాలూకాలోని గ్రామాలన్నీకూడా విద్యుత్ సౌకర్యాన్ని పొందగలవన్న మాట. అయితే బోర్డు ఈ సమావేశంలో ఇది మంజూరు కాలేదని; రేపో మాపో మంజూరు ఖాయమని తెలుస్తున్నది.

### సూళ్లూరుపేట....

సూళ్లూరుపేట తాలూకాకుకూడా ఈ క్లస్టర్‌స్కీము ఒకటి తయారు చేయబోతున్నామని డివిజనల్ ఇంజనీరు శ్రీ శ్యామసుందర్ చెప్పారు. స్కీము తయారుకు—మంజూరుకు మధ్య చాల తతంగం వుంటుంది.

### ఒంగోలు వార్తలు

## లోక్‌సభకు ముగ్గురు అభ్యర్థులు

ఉన్నట్టుండి పార్లమెంటు రద్దయినదృష్ట్యా ఒంగోలు పార్లమెంటు సీటుకు అభ్యర్థి ఎవరనేది వూహాగానాలు బయలు దేరుతున్నాయి. ఈ సందర్భంగా విన వస్తున్న కొన్ని పేర్లు: సినీనటుడు ఎన్టి రామారావు, మద్దిపాడు పంచాయితీ సమితిరాజా మోపర్తి పున్నయ్యచౌదరి, శాసనసభ్యుడు కాటూరు నారాయణస్వామి పేర్లు బహుళ ప్రచారంలో వున్నాయి.

బగ్గయ్యగారు ఈసారి పోటీచేయక పోవచ్చునంటున్నారు; వారలేక పోటీ చేసినా యీసారి గాలివాటం ఆయనకు అనుకూలంగా వుండకపోవచ్చునని అర్థమవుతున్నది. ఆయన గత ఎన్నికల్లో గెల్చినతర్వాత వొక్కసారైనా ఒంగోలు మొహం చూడలేదనే అసంతృప్తి బాగా వుంది ఒంగోలు ప్రజల్లో.

### జిల్లా రాజకీయాలు

కొత్తజిల్లా రాజకీయాలు ఎట్లా వుండబోతవో అర్థంగాకుండావుంది. బి. వ. పూర్తిగా వొకవర్గంవారినే సమర్థిస్తున్నట్లున్నది. మెజారిటీ సమితిరాజుల్లో వొకవిధమైన అసంతృప్తి బయలుదేరినట్లేవుంది గానీ యింకా స్పష్టమైన రేఖలు కానరావడంలేదు. మంత్రులిద్దర్లో వికల్పం లేదనేది చాలాకాలం క్రితంనుండే వ్యక్తమవుతున్నది.

—కొరవ 11 వ పేజీలో


మెషీన్ తయారీ

# సిమెంటు కాంక్రీటు పైపులు

3 అంగుళముల డయామీటర్ మొదలు 4 అడుగుల డయామీటర్ వరకు అన్నిసైజులలో అన్నిరకములు ఇండియన్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం తయారుచేసి యివ్వబడును.

అర్హతగల ఇంజనీర్ల పర్యవేక్షణలో మెషీనులో శాస్త్రీయంగా తయారుచేయబడినవేకాదు; అందుకోసం ప్రత్యేకంగా నిర్మింపబడిన రెండు పెద్దట్యాంకులలో 21 రోజులు క్యూరింగుచేసి, పైపులశక్తి పరీక్షింపబడి ఆతర్వాత విడుదలచేయబడును.

రోడ్డు కల్‌వర్టులకు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములకు తదితర వ్యవసాయ నీటిపారుదల సౌకర్యములకు మా ప్రెషర్ పైపులు అత్యంత వుపయోగకరమైనవి, గట్టిదనంగలవి.

మీ అవసరాలనుగూర్చి మా ఇంజనీరుతో సంప్రదించవచ్చును.

— నూతన వత్సర శుభాకాంక్షలతో —

కృష్ణా ఇండస్ట్రీస్ (రాయలసీమ స్పన్ పైప్ కంపెనీ ఏజెంటు) నవలక్ తోట, నెల్లూరు-2

ఫోను: ఫ్యాక్టరీ—809; ఇల్లు—539.

